



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన కేసీఆర్

- కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని కన్న కూతురే ఆరోపిస్తోంది
- అమెరికా ఆదేశిస్తే ఆపరేషన్ సిందూర్‌ను మోదీ ఆపివేస్తారా? : జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు

కామారెడ్డి టౌన్, మే 29 (ఆంధ్రజ్యోతి): పదేళ్లలో రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చాడని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లాకేంద్రంలోని కింగ్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కామారెడ్డి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 21 మంది సీఎంలు పనిచేసినా రూ.65వేల కోట్లు అప్పులు చేసి అనేక ప్రాజెక్ట్‌లు, రోడ్లు, గ్రామాల అభివృద్ధి చేసి ప్రజాసంక్షేమానికి ఎంతో కృషిచేశారని, కేవలం పదేళ్లలో కేసీఆర్ దాదాపు రూ.లక్ష కోట్ల అప్పులు చేసి ప్రజలపై తీరని భారం మోపాడని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ అరాచక పాలన సాగిందని, కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయని కన్నకూతురు కల్వకుంట్ల కవిత ఆరోపిస్తోందని అన్నారు. ఆ దయ్యాలను పెంచి పోషించిన వారిని కూడా దయ్యమే అంటారు కదా అని అన్నారు. ఆడపడుచుల సింధూరాన్ని తుడిచిన వారికి బుద్ధి చెప్పకుండా అమెరికా ఆదేశిస్తే ఆపరేషన్ సిందూర్‌ను ప్రధాని మోదీ ఆపి ప్రపంచ దేశాల ముందు భారత్ పరువు తీశారని అన్నారు. 1971లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పరాయిదేశాలు తమ దేశ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని అప్పటి అమెరికా అధ్యక్షుడికి తెల్చిచెప్పి పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌ను వేరుచేయడంతోపాటు 95వేల పాక్ సైనికులను బందీలను పాక్‌కు బుద్ధి చెప్పిందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగాలేకున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తపై ఉందని తెలిపారు. స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపు కోసం పనిచేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా విడుతల వారిగా ప్రతీ ఒక్కరికి లబ్ధి చేకురుతుందని తెలిపారు. కేవలం కామారెడ్డి నియోజకవర్గానికి రూ.50 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు.

ప్రొటోకాల్ పేరుతో కామారెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటే ఎలా? : షబ్బీర్ అలీ

నియోజకవర్గ అభివృద్ధికి ముందుండి కలిసి రావాల్సిన ఎమ్మెల్యే ప్రొటోకాల్ అంటూ అభివృద్ధిని అడ్డుకుంటే ఎలాగని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ అన్నారు. బీబీపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నమునాను ప్రారంభించుకుని ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వివరించేందుకు కృషి చేద్దామంటే ఎమ్మెల్యే ప్రొటోకాల్ అంటూ అడ్డుకునే ప్రయత్నం చేశాడని ఆరోపించారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఆ తర్వాత ప్రజాభివృది కోసం పాటుపడాలని అన్నారు. మాట మాట్లాడితే కేసీఆర్, రేవంత్‌లను ఓడించానని చెప్పుకుంటున్న ఆయన మరిప్రజలకు ఏం అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించారో చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఉందని, తాను కామారెడ్డి బిడ్డను (తరువాయి 8వ పేజీలో..)



- పదవుల కోసం అధికార పార్టీ నేతల ఎదురుచూపులు
- ఊరిస్తూ ఊసురుమనిపిస్తున్న అధిష్ఠానం
- కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల్లో అసహనం
- పీసీసీ సహా సంస్థగత పదవులపై అధిష్ఠానం కసరత్తు
- పార్టీ పదవుల్లోనైనా అవకాశం ఇవ్వాలంటున్న ఆశావహులు
- త్వరలో జిల్లా, మండల, బ్లాక్ కమిటీలను నియమించే అవకాశం
- అధ్యక్ష పదవులపై పలువురు సీనియర్ల దృష్టి
- పదవుల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న నేతలు

నామినేటెడ్ పదవులపై ఆశలు!

కామారెడ్డి, మే 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతోంది. ఇప్పటికీ జిల్లాలో నామినేట్ పదవులపై తాము పెట్టుకున్న ఆశలు నెరవేరలేదన్న అసంతృప్తిలో ద్వితీయ శ్రేణి నాయకుల్లో వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలోనే పార్టీ సంస్థగత పదవుల సందడి కూడా మొదలైంది. అధిష్ఠానం పీసీసీ పదవులతో పాటు సంస్థగత పదవులను కట్టబెట్టేందుకు చర్యలు చేపడుతోంది. ఈ సారైన ఖచ్చితంగా నియమాక పదవులకు మోక్షం కలుగుతుందన్న ఆశల్లో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యేల సిఫారస్‌లతో కొన్ని పదవులు భర్తీ కాగా మరికొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో ప్రధానంగా కామారెడ్డి కుడా పాలక వర్గంతోపాటు పలు ప్రముఖ దేవస్థానాల పాలక మండలి నియామకాలు ఉన్నాయి. వీటికి తోడు పార్టీ సంస్థగత పదవులు రాబోతున్నాయని జిల్లా కమిటీల్లోనూ మార్పులకు అవకాశం ఉంటుందన్న చర్చ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జరుగుతుంది.

పదవుల కోసం ఎదురుచూపులు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పూర్తిస్థాయిలో నామినేట్ పదవులను భర్తీ చేయకపోవడంతో పదవుల కోసం ద్వితీయ శ్రేణి నాయకులకు ఎదురుచూపులు తప్పడం లేదు. అధికారంలోకి వచ్చిన మొదట్లో సీనియర్ నేత షబ్బీర్‌అలీకి ప్రభుత్వ సలహాదారుడిగా అవకాశం కల్పించారు. అదేవిధంగా బాన్సువాడలోని కాసుల బాలరాజ్‌కు ఆగ్రో కార్పోరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. కొన్ని మార్కెటింగ్ కమిటి చైర్మన్ పదవులను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల సిపారస్‌లతో భర్తీచేశారు. మరికొందరు సీనియర్ నేతలు కార్పొరేషన్ చైర్మన్ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్ పదవుల కోసం ఎవరికి వారు తమ నేతల ద్వారా సిఫారస్ చేయిస్తున్నారు. కామారెడ్డి పాలక వర్గం కూడా పెండింగ్‌లో ఉంది. అంతేకాకుండా పలు ముఖ్య దేవాలయాల కమిటీలనూ నియమించాల్సి ఉంది.

పీసీసీ కమిటీలో చోటు దక్కేనా?

కాంగ్రెస్ అధిష్ఠానం నామినేట్ పదవులను ఇప్పటికే భర్తీ చేసి ఉంటే ఒక విడుత పదవికాలంలో కొందరు నాయకులకు పదవులు దక్కి మరో విడుతలో మరికొందరికి పదవులు లభించి ఉండేవి. సంవత్సరంన్నర కాలంగా పదవుల నియామకం లేకపోవడంతో కాంగ్రెస్ క్యాడర్‌లో నిరాశ, అసహనం పెరుగుతోంది. పీసీసీ కార్యవర్గంలో కూడా జిల్లా నుంచి కొందరు నేతలు స్థానం ఆశీస్తున్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులతో పాటు రాష్ట్రస్థాయి సంస్థగత పదవుల్లో తమరికి అవకాశం ఇవ్వాలని ఇప్పటికే జిల్లా ఎమ్మెల్యేలు కొందరు పేర్లను సూచించారు. జిల్లాకు చెందిన పలువురి ఎమ్మెల్యేల పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

జిల్లా, మండల కమిటీల్లోనూ మార్పులు

కాంగ్రెస్ జిల్లాతో పాటు మండల,బ్లాక్ స్థాయిలో సంస్థగత పదవుల నియామకంపై కసరత్తు జరుగుతుంది. జిల్లాలో కాంగ్రెస్ కమిటిలోను మార్పు,చేర్పులు ఉండే అవకాశం ఉంది. పార్టీ జిల్లా అధ్యక్ష పదవితో పాటు మండల అధ్యక్ష పదవులకు ఈ సారి గట్టిపోటి నెలకొననుంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జూన్, జూలైలో ఉంటాయని ప్రచారం జరుగుతుండడంతో సంస్థగతపదవుల్లో స్థానం పొందితే స్థానిక ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడం సులభమవుతుందన్న ఆశాభావంతో కొందరు నేతలు హస్తగత పదవుల కోసం పోటీ పడుతున్నారు. అధిష్ఠానం పార్టీ పదవులను భర్తీ చేయనున్నందున ఈ సారైనా కాంగ్రెస్‌శ్రేణులకు పార్టీ పదవులైన దక్కుతాయోలేదో చూడాలి.

అధ్యక్ష పదవికోసం పోటాపోటీ

కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీలను వేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జిల్లా పదవులపై పార్టీ క్యాడర్‌లో పోటీ నెలకొంటుంది. ప్రధానంగా జిల్లా అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందనే ఆసక్తి క్యాడర్‌లో చర్చమొదలైంది. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలోనూ డీసీసీ సూచనలను పరిగణలోకి తీసుకుంటామని అధిష్ఠానం పేర్కొంది. ప్రస్తుతం డీసీసీ అధ్యక్షుడిగా కైలాస్ శ్రీనివాస్ రావు కొనసాగుతున్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఆయనే ఆ పదవిలో ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో అధ్యక్ష పీఠంపై పలువురు సీనియర్ నేతలు దృష్టిసారించారు. అదేవిధంగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సైతం తమ అనుచరవర్గానికి డీసీసీ పదవిని కట్టబెట్టేందుకు ప్రయత్నాలుచేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష రేసులో పలువురు సీనియర్ నేతల పేర్లు వినిపిస్తున్నప్పటికీ అందరినీ కలుపుకుపోయే మనస్థత్వం ఆర్థిక, అంగబలం ఉన్న నేతలకు పదవిని కట్టబెట్టాలని అధిష్ఠానం ఆదేశిస్తున్నట్లు తెలుస్తోంది.



పబ్లిక్ టాయిలెట్‌లలో వసతులు లేక ఇబ్బందులు
- విరిగిన నల్లాలు
- పట్టించుకోని అధికారులు

7

వేతనాలు రాక మున్సిపల్ సిబ్బంది ఇబ్బందులు
- నెలరోజులైనా చెల్లించని వేతనాలు

7

డంపింగ్ యార్డు చెత్త ఇష్టానుసారంగా పారవేత!
- దుర్వాసనతో పలు కాలనీ వాసుల ఇబ్బందులు





బ్యాంకు అధికారులతో సమీక్షిస్తున్న దృశ్యం

రాజీవ్ యువ వికాసంపై బ్యాంకు మేనేజర్లతో సమావేశం

పెద్దకొడప్‌గల్, మే29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై గురువారం ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష నిర్వహించారు. పథకం అమలు కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పరిశీలించి అర్హులని గుర్తించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుగా లక్ష లోపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్, కెనరా బ్యాంక్ మేనేజర్ గోపాల్,శాంతాపూర్ తెలంగాణబ్యాంక్‌మేనేజర్ సాయిరాం పాల్గొన్నారు.

నేడు జీలుగ విత్తనాల పంపిణీ

సదాశివనగర్, మే29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పద్మాజీవాడి, సదాశివనగర్, అడ్లూర్ ఎల్లారెడ్డి, ఉత్నూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి ప్రజాపతి గురువారం తెలిపారు.

టీబీపై కార్మికులకు అవగాహన

కామారెడ్డి టౌన్, మే 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని బీడీ ప్యాకింగ్ కార్మికులకు, మునీమ్‌లకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించినట్లు జిల్లా కార్మికశాఖ సహాయ కమిషనర్ కోటేశ్వర్లు తెలిపారు. కార్మికులు ఎవరైనా రెండు వారాల కన్న ఎక్కువగా దగ్గు, జ్వరం, ఛాతిలో నొప్పి, గాని, తెమడలో రక్తం గుర్తిస్తే టీబీ లక్షణాలుగా గురించి పీహెచ్‌సీ వైద్యులకు తెలియ జేయాలని అన్నారు. పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేసి వ్యాధి నిర్ధారణ అయితే తగిన మందులు ఉచితంగా ఇస్తారని వివరించారు. కార్యక్రమంలో ఆశవర్కర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న సహాయ కమిషనర్

ప్రజల్లో భద్రతాభావం పెంచడమే పోలీసుల ధ్యేయం

- పాతనేరస్థుల ప్రతీ కదలికపై నిఘా ఉంచాలి
- వాహనాలపై చలాన్స్ అందరూ చెల్లించాల్సిందే : రాష్ట్ర డీజీపీ జితేందర్
- జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో డీజీపీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ జితేందర్



మొక్కను నాటుతున్న డీజీపీ

కామారెడ్డి టౌన్, మే 29 (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే పోలీసుల ముఖ్య ధ్యేయమని రాష్ట్ర డీజీపీ జితేందర్‌అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించి జిల్లా పోలీసు యంత్రాంగంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడూ శాంతిభద్రతలతో కూడిన సమాజాన్ని కోరుకుంటారని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండడం ద్వారా వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడమే కాకుండా నేరాలు కూడా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతీ కేసులో సమర్థవంతమైన, నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నప్పుడే ప్రజల నమ్మకాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. పాతనేరస్థులే తరచూ నేరాలకు పాల్పడుతున్నారని, వారి ప్రతీ కదలికపై నిఘా ఉంచాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హైవే అథారిటీ, రవాణాశాఖ వారితో సమన్వయం చేసుకుంటూ ప్రివెంటివ్ చర్యలు, ట్రాఫిక్ నియమాలపై, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనియమని తెలిపారు. వాహనాలపై పెండింగ్ చలాన్‌లను అందరూ చెల్లించాల్సిందేనని తెలిపారు. ఏదైనా నేరం జరిగాక చర్యలు తీసుకునే కంటే జరుగక ముందే ముందస్తు సమాచారంతో నేరాలను ప్రివెంటివ్ చేయాలని తెలిపారు. ప్రతీ గ్రేవ్ కేసును ఎస్పీ మానిటర్ చేస్తూ నేరస్తుడికి ఖచ్చితంగా శిక్షపడేవిధంగా కేసు విచారణను పర్సనల్‌గా చూడడం ప్రశంసనీయమని తెలిపారు. అంతకముందు ఎస్పీ రాజేష్ చంద్ర జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన (తరువాయి 8వ పేజీలో..)

లేగ దూడలను తరలిస్తున్న ఇద్దరిపై కేసు

- లేగదూడలను గోశాలకు తరలించిన పోలీసులు

భిక్కనూరు, మే 29 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతులూ లేకుండా అక్రమంగా 11 లేగదూడలను బొలెరో వాహనంలో ఆదిలాబాద్ నుంచి సంగారెడ్డి తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన వసీం ఆదిలాబాద్‌లో 11 లేగ దూడలను కొని వాటిని మహారాష్ట్రకు చెందిన మహ్మద్ సమీర్‌కు చెందిన బొలెరో వాహనంలో సంగారెడ్డికి ఎలాంటి అనుమతులు లేకుండా పరిమితికి మించి తరలిస్తుండగా భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు 11 లేగదూడలను గోశాలకు తరలించి ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసుల అదుపులో లేగ దూడలతో వెళ్తున్న బొలెరో వాహనం

సబ్‌స్టేషన్ నిర్మాణం జరిగేనా?

- ఎన్నికల సమయంలో కాటేపల్లిలో సబ్‌స్టేషన్ మంజూరైనట్లు ప్రకటన
- పనులు సైతం చేపడుతున్నామన్న అధికారులు
- పనులపై నేడు ఊసెత్తని వైనం

పెద్దకొడప్‌గల్, మే29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణంపై సందిగ్ధత నెలకొంది. కాటేపల్లి చుట్టుపక్కల గ్రామాలకు మెరుగైన విద్యుత్ అందజేసేందుకు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాటేపల్లి గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైనట్లు అధికారులు ప్రకటించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు ప్రకటనతో గ్రామస్థులు తమ ఎన్నో కల నెలవేరబోతోందని సంతోషం వ్యక్తం చేశారు. అధికారులు గ్రామశివారులో ఒక ఎకరం స్థలం కొనుగోలు చేసి విద్యుత్ శాఖ పేరిట రిజిస్ట్రేషన్ కూడా చేయించారు. ఇంకేముంది పనులు ప్రారంభమై తమ గ్రామానికి నాణ్యమైన విద్యుత్ రావడమే తరువాయి అని గ్రామస్థులు భావించారు. అయితే ఇదంతా గడిచి రెండేళ్లు కావస్తున్నా ఇంతవరకు పనులలో మాత్రం కదలిక లేదు. సబ్‌స్టేషన్ కోసం కొనుగోలు చేసిన స్థలంలో ఇంకా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందా ఉంది. గత ఎన్నికల కంటే ముందు సబ్‌స్టేషన్ అంశం తెరపైకి వచ్చినా అది ఇంక అమలులోకి రాకపోవడంతో గ్రామస్థులు ఉసూరుమంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే పనులు ప్రారంభించి సబ్‌స్టేషన్ ప్రారంభిస్తామని ఆనాడు తెలిపిన అధికారులు నేడు ఆ ఊసెత్తడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. కాటేపల్లి గ్రామ పరిధిలో విద్యుత్ సబ్‌స్టేషన్ పూర్తయితే కాటేపల్లి గ్రామంతో పాటు కాటేపల్లి తండా, పారడ్‌పల్లి, పారడ్‌పల్లి తండా, కోరన్‌పల్లి తండా, అల్లాపూర్ గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి కాటేపల్లి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు గాడిలోకి తీసుకవచ్చి, పనులు పూర్తి చేసి గ్రామస్థులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం కొనుగోలు చేసిన స్థలం ఇదే..

అనుమతులు రాగానే పనులు చేపడతాం: ఏడీఈ

పెద్దకొడప్‌గల్ మండలం కాటేపల్లి, జుక్కల్ మండలం పెద్దఏడ్గి, నిజాంసాగర్ మండలం బ్రహ్మణపల్లి గ్రామాల పరిధిలో సబ్‌స్టేషన్ కోసం ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు రాగానే పనులను ప్రారంభిస్తామని పిట్లం ఇన్‌చార్జి ఏడీఈ అరవింద్ తెలిపారు.

నెరవేరిన నిరుపేదల కల : కాంగ్రెస్



ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భీమ్‌గల్, మే29(ఆంధ్రజ్యోతి): సొంత ఇళ్లు లేని నిరుపేదల కలలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నెరవేరాయని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని 2, 10వ వార్డులలో లబ్ధిదారులకు ము గ్గులు మంజూరు పత్రాలను అంద జేశారు. గత ప్రభుత్వాల హయాంలో ఇండ్లు లేని నిరుపేదలకు సొంత గూడుకోసం ఎదురుచూసిన ఏఒక్క ప్రభుత్వం పట్టించుకోలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కలకు ముం దు ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గోపు గంగాదర్, పట్టణ అధ్యక్షుడు నర్సయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు పర్స అనంత్ రావు, నాయకులు నాగేంద్ర, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరంగా ర్యాలీలో ప్రతీ ఒక్కరు పాల్గొనాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

బోధన్‌రూరల్,మే29(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం చేపట్టనున్న తిరంగా ర్యాలీలో ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపికిషన్, మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతం సందర్భంగా భారత సైనికుల పరాక్రమాన్ని గర్వంగా గుర్తిస్తూ ఈ ర్యాలీని సాయంత్రం 4గంటలకు హనుమాన్ ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రాజుల దేవి పవన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులుయోగిరాజ్, వైద్య, నాయకులు రవీందర్, ఏనుగంటి గౌతం గౌడ్, కందికట్ల వాసు, లింగం, బాబురావు, బీజేపీ నాయకులు తదితరులున్నారు.

నవీపేటలో విరబూసిన మే పుష్పం

నవీపేట,మే29(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో మే పుష్పం విరబూసింది. సంవత్సర కాలంలో ఒక్క మే మాసంలోనే ఈ పుష్పం వికసిస్తుంది. మండల పరిషత్ కార్యాలయంలో విరబూసిన మే పుష్పాన్ని వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు పుష్పాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు.



నవీపేట మండల పరిషత్ కార్యాలయంలో పూసిన మే పుష్పం

తొలకరి వర్షాల వల్ల పశువుల
పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలి

మాక్లూర్, మే29(ఆంధ్రజ్యోతి): తొలకరి వర్షాల కారణంగా కొత్తగా వచ్చిన గడ్డిమేయడం ద్వారా పశువులకు రోగాలు వస్తాయని పశువుల పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి ఉమమతాహేర్, డాక్టర్ కిరణ్‌దేశ్‌పాండే తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మాక్లూర్‌లో పశువులకు జబ్బవాపు వ్యాధి నిరోధక టీకాలు గొర్రెలకు చిటుకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేదెలలో రోగ లక్షణాలు అతి జ్వరంతో గురకవస్తు గొంతువాయడం, శ్వాసలో ఇబ్బంది ద్వారా పశువులు చనిపోతాయని అందుకని గొంతువాపు టీకాలు వేసుకోవాని ఆవులలో జబ్బవాపు రోగం వచ్చి అతి జ్వరంతో నడవలేక తొడభాగంలో నొప్పివచ్చి ఇబ్బంది పడుతాయని అలాగే గొర్రెలలో చిటుకురోగం రావడం వల్ల ఆకస్మిక మరణాలు సంభవించి గొర్రెల కాపరులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఆవులలో ప్రస్తుతం ముద్దచర్మ వ్యాధి వచ్చి పాడిపశువుల పెంపకందారులకు నష్టం చేకూరుస్తుందని కావున పెంపకందారులు టీకాలు వేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వినిత, షైమద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య

రెంజల్,మే29(ఆంధ్రజ్యోతి):మండలంలోని బోర్గాం గ్రామానికి చెందిన మేకల లక్ష్మణ్(42)అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోర్గాం గ్రామానికి చెందిన మేకల లక్ష్మణ్ తరుచూ. భార్యతో గొడవ పడేవాడని ప్రతి రోజు మద్యం తాగి భార్యను బాధించడంతో మద్యానికి బానిసైన భర్త తరుచు ఇంట్లో గొడవలు చేయడంతో భార్య తన పుట్టింటికి వెళ్లడంతో మద్యానికి బానిసైన లక్ష్మణ్ జీవితంపైన విరక్తి చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందాడని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. మృతుడి తల్లి మేకలపోసాని ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు,పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు డిబార్

డిచ్‌పల్లి,మే 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్ తెలిపారు.ఉమ్మడి జిల్లా పరిధిలో 32పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరిగాయని ఘంట చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం జరిగిన సెమిస్టర్ పరీక్షలకు 6679 విద్యార్థులకు గా ను 6153 హాజరయ్యారు.524 గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన సె మిస్టర్ పరీక్షలకు 8011గాను 7241 హాజరయ్యరని, 769 గైర్హాజరయ్యారని చంద్ర శేఖర్ తెలిపారు.ముగ్గురు విద్యార్థులుడిబార్ అయ్యారని తెలిపారు.సీఎస్‌ఐ నిజామాబాద్,ఆర్‌కే డిగ్రీ కళాశాల కామారెడ్డి, గవర్నమెంట్ డిగ్రీ కళా శాల కేంద్రాలలో ఒక్కోవిద్యార్థి డిబార్‌అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ తెలిపారు.

చెరువులో కాలుజారి పడి ఒకరి మృతి

ఆర్మూర్‌టౌన్, మే29(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మల్లారెడ్డి చెరువు లో గురువారం కాలుజారీ పడి దొండి గంగప్రసాద్ (52) అనే వ్యక్తి మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలకృత్యాలకు వెళ్లిన ప్రసాద్ చెరువులో కాలు జారిపడి ఈతరాక నీటిలో మృతిచెందాడు. భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణతెలిపారు.మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

● ఈత వచ్చి ఉంటే కాపాడేవారు

కళ్లఎదుటే కాలుజారి పడ్డ గంగాప్రసాద్‌ను రోడ్డున వెళ్లేవారు చూసి కాపాడాలని ప్రయత్నించారు. కానీ వారిలో ఎవరికి ఈత రాకపోవడంతో సుమారు కొంతసేపు చేతులు ఆడిస్తూ బయటకు రావడానికి ప్రయత్నించాడు. కానీ ఆయనకు ఒక కాళ్లు బోదకాలు ఉండడంతో కాళ్లు కదపలేక ప్రాణాలు తమ కళ్లఎదుటే పోయాయని పలువురు స్థానికులు శోకసంద్రంలో మునిగారు. రోడ్డుపై ఆగిన పలువురికి ఈత రాకపోవడం ఆయనకు దురదృష్టకరంగా మారింది. కొద్దిసేపటి తర్వాత ఈత వచ్చిన ఒక వ్యక్తి చెరువులోకి దూకి ఆయనను కాపాడేందుకు వెళ్లి తీసుకు వచ్చినప్పటికి అప్పటికే గంగప్రసాద్ నీటిమునిగి చనిపోయాడు. ఆ వ్యక్తి గంగప్రసాద్ మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చారు.

ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కేంద్ర బృందం పరిశీలన



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు



పింఛన్ పంపిణీ వివరాలను తెలుసుకుంటున్న కేంద్ర బృంద సభ్యులు



సదన్ విద్యార్థులతో మాట్లాడుతున్న టీం సభ్యులు



ఎడపల్లి మండల అధికారులతో కేంద్ర పరిశీలన బృందం

నవీపేట,మే29(ఆంధ్రజ్యోతి):మండలంలోని అబ్బాపూర్(ఎం), జన్నేపల్లి గ్రామాలలో రెండో రోజైన గురువారం నలుగురు కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు.ఈసందర్భంగా ఆయా గ్రామాలలో గర్భవతులు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలు, వ్యాక్సినేషన్, ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ వంటి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు పేషెంట్ల ఇంటికి వెళ్లి వైద్యసేవలు ఏవిధంగా అందుతున్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిల్ప, సూపర్‌వైజర్ కిషన్, ఏపీఎం భూమేష్ గౌడ్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

● మానవత సదన్, సీహెచ్‌సీల సందర్శన

డిచ్‌పల్లి: కేంద్ర బృందం సభ్యులు భాను ప్రతాప్ సింగ్, జైపాల్ మౌర్య,దివ్యసింగల్, అరవిందర్, ప్రతినిధులు గురువారం 2వ రోజు కూడా డిచ్‌పల్లి మండలంలో పర్యటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు తీరు స్వయంగా పరిశీలించారు. అందులో భాగంగా ఘన్‌పూర్ తపాల కార్యాలయం పింఛన్ పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పింఛన్ డబ్బులు తీసుకునేందుకు వచ్చిన పోస్టు ఆఫీస్‌లో తమకు రూ.2016 పంపిణీ చేయాల్సి ఉన్న రూ.2,000 ఇచ్చి బెదిరిస్తున్నారని మిగతా 16రూ. ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వ బృందం సభ్యులకు లబ్ధిదారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడే ఉన్న సబ్‌పోస్టు మాస్టర్ రాజును బృందం సభ్యులు ప్రశ్నించి మందలించారు. ఒక్క ఘన్‌పూర్ గ్రామ పరిధిలోనే 721 మంది లబ్ధిదారులకు 16రూ. చెల్లించకుండా ప్రతి నెల రూ.11వేల పైనే ఆయన కాజేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారు పేర్కొన్నారు. పేదల డబ్బు కాజేయడం ఎంత వరకు సమంజసమని పింఛన్ డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని వారు అభిప్రాయ పడ్డారు. బృందం సభ్యులు ప్రశ్నించడంతో బ్రాంచ్ పోస్టుమాస్టర్ నీళ్లు నమిలారు.

● మానవత సదన్ సందర్శించిన సభ్యులు

అమ్మనాన్న లేని అనాథల మానవత సదన్ కేంద్రాన్ని కేంద్ర బృందం సభ్యులు సందర్శించి విద్యార్థుల వివరాలు, బోధన తీరు తెన్నులు సదన్ కేర్ టేకార్ కమ్మరి రమేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఒకవైపు చదువుతు మరోవైపు అల్లికలు, కుట్లు తయారు చేసిన పలు డిజైన్లు పరిశీలించి అభినందించారు. నర్సింగ్, బీఈడీ, ఇంజనీరింగ్, ఇంటర్మీడియేట్, విద్యార్థులకు చదువు అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నమని బృందం సభ్యులకు కేర్ టేకార్ వివరించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో మానవత సదన్ కొనసాగుతుందని తెలిపారు.

● 30పడకల ఆస్పత్రి సందర్శన

మండల కేంద్రంలోని ప్రభుత్వ 30పడకల ఆస్పత్రిని బృందం సభ్యులు సందర్శించి వైద్యాధికారి వైద్య బృందంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, డెలివరిలు, ఏ విధంగా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని రోగులతో వారు మాట్లాడి మందుల స్టాక్‌ను పరిశీలించారు. నడిపల్లి పంచాయతీ కార్యదర్శి రమేశ్ ద్వార ఇందిరమ్మ నిర్మాణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు లేని వారు ఎంత మంది అని అడిగి తెలుసుకున్నారు.

● మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన కేంద్ర పరిశీలన బృందం

ఎడపల్లి: ఎడపల్లి మండలంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం కేంద్ర పరిశీలన బృందం పరిశీలించారు. రెండు రోజుల నుండి మండలంలోని జానకంపేట, జైతాపూర్ గ్రామాల్లో సందర్శించి ఆయా గ్రామాల్లో చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వారు పరిశీలించారు. ఆయా గ్రామాల ప్రజలను అడిగి పథకాలు అమలు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన కేంద్ర పరిశీలన బృందం మండలంలో చేపడుతున్న ప్రభుత్వ పథకాల వివరాలను, వాటిని అమలు చేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శంకర్, మండల పశు వైద్యాధికారి ప్రదీప్, ఎంపీఓ మన్మోహన్ శర్మ, కేంద్ర పరిశీలన బృందం సభ్యులు తదితరులు ఉన్నారు.

పంట మార్పిడి పద్ధతులు అవలంబించాలి

కోటగిరి,మే29(ఆంధ్రజ్యోతి): రైతులు పంట మార్పిడి పద్దతులను అవలంభిస్తే అధిక దిగుబడులు పెంపొందించుకోవచ్చని రుద్రూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయ్ కుమార్ సూచించారు. పొతంగల్ మండలంలోని హెగ్డోలి రైతు వేదికలో గురువారం రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త విజయ్‌కుమార్ మాట్లాడుతూ పచ్చిరొట్ట పంటలను పెంచుకోవడం వల్ల రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవచ్చన్నారు. తక్కువ కాల పరిమితి గల రకాలను ఎంచుకోవడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఒకే రకమైన పంటలను వేయడం ద్వారా భూములు చౌడు బారుతున్నాయన్నారు. పంట మార్పిడి పద్దతులు అవలంభించడంతో పాటు పప్పుధాన్యాలు, నూనె గింజల పంటలకు ప్రాధాన్యత ఇస్తే అధిక లాభాలను పొందవచ్చొన్నారు. వరి, సోయా, మొక్కజొన్న పంటల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. వ్యవసాయ అవసరాలకు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాల రసీదులను తప్పనిసరి భద్రపర్చుకోవాలన్నారు.



హెగ్డోలిలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త విజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్వేత, మండల వ్యవసాయ అధికారిణి నిశిత, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, పశువైద్య అధికారి సురేష్ కుమార్, రైతులు నాగం సాయిలు, అర్జున్ రావు, సాయినాథ్, శివరాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మండలంలో భారీ వర్షం

నవీపేట,మే29(ఆంధ్రజ్యోతి):మండలంలో గురువారం మధ్యాహ్నం భారీవర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం మాములుగా ఉండగా మధ్యాహ్నం సమయానికి వాతావరణంలో మార్పులు వచ్చి సుమారు గంటపాటు భారీ వర్షం కురిసింది.దీంతో పల్లపు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి.ఇటీవల వరుసగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వేసవితాపం నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.

లింబాద్రి గుట్ట హుండీ లెక్కింపు

భీమ్‌గల్, మే29(ఆంధ్రజ్యోతి):పవిత్ర పుణ్యక్షేత్రమైన లింబాద్రి గుట్టపై ఆలయ అన్నదాన సత్రాహుండీలను దేవదాయశాఖ అధికా రుల సమక్షంలో గురువారం లెక్కించారు. ఆలయంలోని గర్భగుడిలో గల హుండీలో రూ.6లక్షల 28వేల 505 , అన్నదాన హుండీలో రూ.ఒక లక్ష 82వేల 43 జమ అయ్యాయి. ఈ లెక్కింపులో ఆలయ అర్చకులు నంబీ వంశసులు, సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి, ఉపాధ్యక్షుడు మోహన్, ప్రధానకార్యదర్శి నవీన్, క్యాషియర్ హరీష్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

జక్రాన్‌పల్లి, మే29(ఆంధ్రజ్యోతి): చోరీ కేసులో పాత నేరస్తుడు నూనె కిరణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై మాలిక్ రెహ్మాన్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన గడ్డం భూమేశ్వర్ ఇంట్లో ఈనెల 26న గుర్తు తెలియని వ్యక్తులు వెనుకవైపు నుంచి ప్రవేశించి ఇంట్లోకి వెళ్లి దాచివుంచిన చీరలు, దుప్పట్లు, సిలిండర్, వస్తు సామాగ్రి దొంగలించుకొని పోగా ఈ కేసు గడ్డం భూమేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. అదే గ్రామానికి చెందిన పాత నేరస్తుడు నూనె కిరణ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా తానే నేరం చేశారని ఒప్పు కోవడంతో నిందితుడుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బాల్కొండ,మే29(ఆంధ్రజ్యోతి):మండలం బోదేపల్లి గ్రామానికి చెందిన పెండెం నవ్య అనారోగ్యానికి గురైనందున ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం జరిగింది.ఈ విష యం తెలుసుకున్న బాల్కొండ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ తెలియజేయగానే సీఎంఆర్ఎఫ్ సహాయనిధి నుంచి రూ.23 వేలచెక్కును అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు పాల్గొ న్నారు.

పసుపుబోర్డు కార్యాలయ ఏర్పాటు పట్ల హర్షం

ఆర్మూర్ రూరల్, మే29(ఆంధ్రజ్యోతి): పసుపుబోర్డు కార్యాలయాన్ని నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం హర్షనీయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పసుపుబోర్డు ఏర్పాటు చేసి అంకాపూర్‌కు చెందిన పల్లె గంగారెడ్డిని జాతీయ పసుపుబోర్డు చైర్మన్‌గా నియమించి నిజామాబాద్ పట్టణంలో కార్యాలయం ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఇచ్చిన మాటను ఎంపీ ధర్మపురి అర్వింద్ నిలబెట్టుకొని రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచారని విమర్శించారు. అభివృద్ధి ప్రజాసంక్షేమం బీజేపీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

కోటగిరి,మే29(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ నియోకవర్గంలోని పొతంగల్ మండలానికి 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, మాజీ ఎంపీపీ పవన్, కాంగ్రెస్ నాయకులు ఏజాజ్ ఖాన్, చాంద్ పాషా, అభిషేక్, రాజు, ప్రశాంత్, దత్తు, మన్సూర్, సుభాష్, దస్తాగిరి, మాణికప్ప, నబీ, సంధాని, సాయిబాబా, అశోక్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

ఆర్మూర్‌రూరల్, మే29(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణానికి చెందిన గాండ్ల జీవన్ కుటుంబానికి సీఎం సహయనిధి ద్వారా రూ. 2లక్షల 50వేలు ఎల్‌వోసీ ని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. జీవన్ ఇటీవల అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున ఆయనకు ఎల్‌వోసీ అందజేశారు. ప్రత్యేక చొరవ తీసుకొని ఎల్‌వోసీ ఇప్పించిన వినయ్‌రెడ్డికి జీవన్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

రెండు బైకులు ఢీ : ముగ్గురికి గాయాలు

ఎడపల్లి, మే29(ఆంధ్రజ్యోతి):మండల గ్రామ శివారులోని పెద్దవాగు బ్రిడ్జి వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన ఇద్దరు యువకులు తమ ద్విచక్ర వాహ నంపై బోదన్ నుంచి నిజామాబాద్ వెళ్తుండగా అదే సమయంలో నిజామాబాద్ నగరానికి చెందిన యువతి నిజామాబాద్ నుంచి బోధన్‌కు తన స్కూటీపై వెళ్తుంది. ఎదురెదురుగా వచ్చిన రెండు బైకులు ఢీ కొట్టడంతో స్కూటీపై ఉన్న యువతితో పాటు బైకుపై ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు అయ్యాయి.వెంటనే క్షతగాత్రులను అంబులెన్సులో జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. యువతి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఆర్మూర్ టౌన్, మే29(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని ఆర్మూర్ మున్సిఫ్‌కోర్టు న్యాయాధికారిణి శ్రీదేవి అన్నారు. గురువారం సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్‌తో కలిసి గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతీఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణకు ముందుండాలన్నారు.

వేల్పూర్‌లో విత్తన విక్రయ కేంద్రాల తనిఖీ

వేల్పూర్, మే29(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలో పలు విత్తన విక్రయ కేంద్రాలను గురువారం మండల వ్యవసాయాధికారి శృతి, ఎస్సై సంజీవ్‌లు తనిఖీ చేశారు. ఆయా షాపులలో విత్తనాలను పరిశీలించారు. నాణ్యత కలిగిన విత్తనాలను మాత్రమే అమ్మాలని విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. లైసెన్స్, స్టాక్ రిజిస్టర్‌లు, బిల్ బుక్స్ వంటి రికార్డులను, విత్తన నిల్వలను పరిశీలించారు.

చికిత్స పొందుతున్న ఉద్యోగిని
పరామర్శించిన ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి



నరేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్ రూరల్, మే29(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి నరేష్‌ను గురువారం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పరామర్శిం చారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయాన్ని అయిన ఇప్పటించడానికి సిద్ధంగా ఉన్నానని నరేష్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సీఎం సహయనిధి నుంచి రూ. 25 లక్షలు మంజూరు చేయాలని సీఎంవో అధికారి వేముల శ్రీనివాస్‌ను కోరారు. సాధ్యమైనంత త్వరగా చికిత్స కు అయ్యే ఖర్చుని మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని నరేష్ కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి చిన్నారెడ్డి, మదు, సాయినాథ్ రెడ్డి, పోచంపల్లి శ్రీను ఉన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవీపేట,మే29(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాడాపూర్‌కు చెందిన ప్రవీణ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం తన ఇంటి పక్కనే ఉన్న సమీప బంధువు ఎండల రవీందర్‌ను ఇంకుడు గుంత విషయంలో గొడవ పడి ప్రవీణ్ కర్రతో దాడి చేసి గాయపర్చారని అన్నారు. బాధితుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తే అక్రమ కేసులు పెడుతారా

- సునీల్‌రెడ్డి అక్రమ సంపాదనను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం
- ప్రభుత్వ హామీలు అమలయ్యే వరకు ప్రజలతో పోరాడుతాం



ముప్కాల్ పోలీస్ స్టేషన్ ముందు విలేకరులతో మాట్లాడుతున్న శేఖర్‌రెడ్డి

ముప్కాల్, మే29(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు జోగు నర్సయ్య కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తూ సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు గాను బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌కుమార్ అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదని డీసీసీబీ డైరెక్టర్ మెండోరా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్ అన్నారు. గురువారం ముప్కాల్ పోలీసులు నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బాల్కొండ నియోజకవర్గ నాయకులు ఆయనకు మద్దతుగా ముప్కాల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఎస్సై రజనీకాంత్‌ను కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండలాల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్, బద్దం ప్రవీణ్‌రెడ్డి, జోగు నర్సయ్య, వెంకటొరెడ్డి,నర్సారెడ్డి,బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభయహస్తం ఫౌండేషన్ ప్రతినిధికి సన్మానం

కోటగిరి,మే29(ఆంధ్రజ్యోతి): కోటగిరి ఉమ్మడి మండలంలో అభయహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య పరీక్షలు అందించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ ప్రతినిధి కొడాలి కిషోర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు లక్ష్మి, శ్రీదర్, శ్రీనివాస్ గౌడ్, అశోక్, శ్రీనివాస్, రవీందర్ బాబు, సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగకు 'పద్మశ్రీ' అభినందనీయం

కోటగిరి,మే29(ఆంధ్రజ్యోతి): మాదిగ జాతి అభ్యున్నతికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేసిన సేవలు ఎనలేనివని కేంద్ర ప్రభుత్వం ఆయన చేసిన సేవలకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం అభినందనీయమని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు పోచీరాం పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో గురువారం మందకృష్ణ మాదిగ పద్మ శ్రీ అవార్డును అందుకోవడాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, దినేష్, విజయ్, దావులయ్య, సాయిలు, సాయినాథ్, లాలయ్య, రాము, కృష్ణ, రాజన్న, యాదు, వినోద్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ప్రతిభ పురస్కారాల కరపత్రాల ఆవిష్కరణ

వేల్పూర్, మే29(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పడిగెల గ్రామంలో విశ్వకర్మ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కారాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ విశ్వకర్మ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గద్దె గంగాధర్ మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్‌లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఈనెల 31వ తేదీ వరకు పదవ తరగతి ఆన్‌లైన్ మెమో, ఆధార్‌కార్డులు 9490006312, 9440038459, 9704788075 లకు వాట్సాప్ ద్వారా పంపాలని సూచించారు. మండలానికి ఇద్దరు విద్యార్థుల చొప్పున ప్రథమ, ద్వితీయ ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం ఆర్మూర్‌లో విశ్వకర్మ భవన్‌లో జూన్ 1వ తేదీన అందజేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్రానికి రానున్న నలుగురు కొత్త ఐఏఎస్‌లు

హైదరాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): 'సివిల్ సర్వీసెస్ పరీక్ష-2024' ద్వారా ఎంపికైన నలుగురు కొత్త ఐఏఎస్ అధికారులు రాష్ట్రానికి రానున్నారు. తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఖాళీలను భర్తీ చేయడానికి మొత్తం 180 మంది ఐఏఎస్‌లను ఆయా రాష్ట్రాలకు కేటాయిస్తున్నట్లు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ(డీవోపీటీ) వెల్లడించింది. రాష్ట్రానికి రానున్న నలుగురిలో ఇద్దరు సొంత రాష్ట్రం తెలంగాణకు చెందిన వారు కాగా... మిగతా ఇద్దరు ఇతర రాష్ట్రాలకు చెందినవారని తెలిపింది. అలాగే ఇద్దరు ఐఏఎస్‌లు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూఎస్)కు చెందినవారు కాగా, మరో ఇద్దరు ఇతర వెనుకబడిన వర్గాల(ఓబీసీ)కు చెందినవారు ఉంటారని డీవోపీటీ పేర్కొంది.

విస్తరణలో మాదిగలకు స్థానం కల్పించాలి

» అధిష్ఠానానికి విజ్ఞప్తి చేయనున్న ఎమ్మెల్యేలు

న్యూఢిల్లీ, మే 29 (ఆంధ్రజ్యోతి): మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని ఆ వర్గానికి చెందిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఢిల్లీ చేరుకున్నారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు మందుల సామ్యూల్, కవ్వంపల్లి సత్యానారాయణ, అడ్లూరి లక్ష్మణ్, తోట లక్ష్మీకాంతరావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే ఈ విషయంపై ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్, మీనాక్షి నటరాజన్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. ఇప్పుడు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు చెప్పాలని ఢిల్లీకి వచ్చామని తెలిపారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 60 లక్షలు వరకు ఉన్న తమకు క్యాబినేట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమని చెప్పారు.

మంత్రిపై అసభ్య పోస్టు .. బీఆర్ఎస్ నేత అరెస్ట్

కాటారం, మే 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబుపై సోషల్‌మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టిన కాటారం బీఆర్ఎస్ నాయకుడు జక్కు శ్రావణ్‌ను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఖానాపూర్‌లో బంధువుల ఇంట్లో ఉన్న శ్రావణ్‌ను గురువారం తెల్లవారుజామున పోలీసులు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ విషయంపై ఎలాంటి సమాచారం లేదని స్థానిక పోలీసులు తెలిపారు. మరోవైపు శ్రావణ్‌ను నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా కోర్టు బెయిల్ మంజూరు చేసిందని బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

» భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్

హైదరాబాద్, మే 29(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 80 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారని ఇందులో ఆర్థిక ఇబ్బందుల కారణంగా 60 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.



సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును కలిసిన తెలంగాణ కేడర్‌కు కేటాయించిన 2024 బ్యాచ్ ట్రెయినీ ఐఏఎస్‌ల బృందం

రేపే మిస్ వరల్డ్-2025 ఫైనల్

హైటెక్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా వేదిక .. మల్టీ మీడియా చాలెంజ్‌లో విజేతలుగా నలుగురు

హైదరాబాద్, మే 29(ఆంధ్రజ్యోతి): గత మూడు వారాలుగా కొనసాగుతున్న ప్రపంచ అందాల పోటీలు తుది దశకు చేరుకున్నాయి. శనివారం సాయంత్రం మిస్ వరల్డ్-2025 ఫైనల్ కోసం నగరం సిద్ధమైంది. సాయంత్రం 6 గంటల నుంచి హైటెక్స్‌లో జరగనున్న ఈ పోటీల కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. విదేశాల నుంచి వచ్చిన ప్రత్యేక డిజైనర్లు ప్రధాన వేదికను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. శనివారం వేడుకల్లో భాగంగా.. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండేజ్, ఇషాన్ ఖట్టర్‌తో పాటు పలువురు నటులు నృత్యప్రదర్శన ఇవ్వనున్నారు. ఫైనల్ పోటీల్లో న్యాయనిర్ణేతలుగా ప్రముఖ నటుడు సోనూ సూద్, మేఘా ఇంజినీరింగ్ గ్రూప్ డైరెక్టర్ సుధారెడ్డి, 2017 మిస్ వరల్డ్ విజేత మానుషి చిల్లర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. కాగా.. ఏటా మిస్ వరల్డ్ ఫైనల్లో ఇచ్చే మానవతావాది (హ్యూమానిటేరియన్) పురస్కారాన్ని ఈసారి సోనూసూద్‌కు ఇవ్వనున్నారు. అలాగే రెండు రోజుల క్రితం నిర్వహించిన 'మల్టీమీడియా చాలెంజ్' విజేతలను మిస్ వరల్డ్ సంస్థ గురువారం రాత్రి ప్రకటించింది. ఇందులో నాలుగు ఖండాల నుంచి నలుగురు విజేతలున్నారు. ఏషియా-ఓషియానా నుంచి థాయ్‌లాండ్, యూరప్ నుంచి మాంటేనెగ్రో, ఆఫ్రికా నుంచి కామెరూన్, అమెరికా-కరేబియన్ నుంచి డొమినికన్ రిపబ్లిక్ దేశాల ప్రతినిధులు ఇందులో విజేతలుగా నిలిచారు. దీంతో ఫైనల్‌లో టాప్-40లో వీరి స్థానం ఖరారైంది.



'మల్టీమీడియా చాలెంజ్' విజేతలు మిస్ థాయ్‌లాండ్, మిస్ కామెరూన్, మిస్ డోమినికన్ రిపబ్లిక్, మిస్ మాంటెనెగ్రో

'మిస్ వరల్డ్'కు రూ.300 కోట్లా..?

» మహిళా హక్కుల ఉద్యమకారుల ధ్వజం

హైదరాబాద్ సిటీ, మే 29 (ఆంధ్రజ్యోతి): 'ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర పైసల్లేవ్.. కానీ, మిస్ వరల్డ్ అందాల పోటీలకు మాత్రం రూ.300 కోట్లు ఖర్చుపెడతారా?'అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై మహిళా హక్కుల ఉద్యమకారులు మండిపడ్డారు. మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో మిస్ వరల్డ్ పోటీల వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీకి ఆయా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. శనివారం జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలేను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పదోవంతు డిగ్రీ కాలేజీల్లో సున్నా ప్రవేశాలు

ఒక్కరూ చేరని కాలేజీలు 74 .. 60,436 మందికి ప్రవేశాలు ఖరారు..దోస్త్ తొలి విడత జాబితా విడుదల



హైదరాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పదోవంతు డిగ్రీ కాలేజీల్లో ఒక్క విద్యార్థి కూడా అడ్మిషన్ తీసుకోలేదు. ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26)లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశానికి ఉద్దేశించిన దోస్త్-2025 తొలి విడత అడ్మిషన్లలో రాష్ట్రంలోని 805 కాలేజీల్లో 74 కాలేజీల్లో ఒక్కరూ అడ్మిషన్‌కు వెబ్ ఆప్షన్ ఇవ్వలేదు. అందులో రాజన్న-సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా ఉంది. గతేడాది మాదిరే ఈసారి యూజీ డిగ్రీలో 36శాతం (21,758 మంది) కామర్స్ కోర్సులు ఎంచుకోగా, తర్వాతి స్థానాల్లో ఫిజికల్ సైన్సెస్ 15,249 మంది, లైఫ్ సైన్సెస్ 11,005 మంది, ఆర్ట్స్ 5,986 మంది, ఇతర కోర్సులు 6,438 మంది ఎంచుకున్నారు. 58,575 మంది ఇంగ్లీష్ మాధ్యమం, 1,552 మంది తెలుగు, 309 మంది హిందీ మాధ్యమం ఎంచుకున్నారు. తొలి జాబితాలో సీట్లు విద్యార్థినులే అధికసీట్లు పొందారు. ఈ నెల మూడో తేదీ నుంచి ప్రారంభమైన దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో 89,572 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోగా 65,191 మంది వెబ్ ఆప్షన్లు సమర్పించారు. వారిలో 60,436 మంది సీట్లు లభించాయి. రాష్ట్ర వ్యాప్తంగా 805 డిగ్రీ కాలేజీల్లో 3,71,096 సీట్లు ఉన్నాయి. దోస్త్ తొలి విడుత అడ్మిషన్ల జాబితాను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, ఉపాధ్యక్షులు ఈ.పురుషోత్తం, ఎస్‌కె. మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు గురువారం విడుదల చేశారు. తొలి జాబితాలో సీట్లు లభించిన వారు ఈ నెల 30 నుంచి జూన్ ఆరో తేదీ వరకూ నిర్దిష్ట ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, లేకపోతే సీటు రద్దవుతుందని బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 30 నుంచి జూన్ 9వరకూ దోస్త్ రెండో విడత దరఖాస్తులను స్వీకరిస్తామని, 13న సీట్లు కేటాయిస్తామన్నారు.

సీట్ల భర్తీలో నిజాం కాలేజీ టాప్

హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ 1,197 సీట్లకు 1,170 (97.74%) సీట్ల భర్తీతో మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో కోఠి మహిళా కాలేజీ (వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం)లో 93.19%, మూడో స్థానంలో ఉన్న సిటీ కాలేజీలో 88.89, బేగంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 82.69, ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 80.98, నారాయణగూడలోని బాబు జగ్జీవన్‌రాం డిగ్రీ కాలేజీలో 80.29, కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కాలేజీలో 73.01, నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కాలేజీలో 68.56, హన్మకొండలోని యునివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో 66.1, నిజామాబాద్‌లోని గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీలో 65.75% సీట్లు భర్తీ అయ్యాయి. ఈసారి దోస్త్‌లో 10 మంది టాప్ ర్యాంకర్లలో నలుగురు కోఠి మహిళా కాలేజీని ఎంచుకున్నారు. వారిలో ముగ్గురు ఫిజికల్ సైన్సెస్, ఒకరు లైఫ్ సైన్స్ సబ్జెక్ట్ ఆప్ట్ చేసుకున్నారు. ఇంటర్‌లో 99.60% మార్కులతో దోస్త్‌లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు పొందిన వసంత్ కుమార్, 99.40% మార్కులతో ఎనిమిదో ర్యాంకు పొందిన బెక్కరి అక్షిత కూడా నిజాం కాలేజీలో కామర్స్ విభాగంలో సీటు పొందారు.

75% హాజరుతోనే ఫీజు రీయింబర్స్‌మెంట్

డిగ్రీ కోర్సుల్లో కనీసం 75% తరగతులకు హాజరైన విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని గురువారం జరిగిన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ల సమావేశంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. మరోవైపు, మూడేళ్ల డిగ్రీ కోర్సులో ఆరు సెమిస్టర్లలో ప్రతి సెమిస్టర్‌కు 25 క్రెడిట్స్ చొప్పున 150 క్రెడిట్స్ ఉండగా, వాటిని 142కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చివరి సంవత్సరం రెండు సెమిస్టర్లలో ఒక మైనర్ సబ్జెక్ట్, ప్రథమ/ద్వితీయబాషలకు కలిపి 15 చొప్పున 30 క్రెడిట్స్ తొలగించారు. ఐదో సెమిస్టర్‌లో మల్టీ డిసిప్లినరీ కోర్సు 4, అదనంగా నేర్చుకునే ఇతర కోర్సులకు 7 క్రెడిట్స్, చివరి సెమిస్టర్‌లో ఇంటర్న్‌షిప్‌కు 4, ఇతర అదనపు కోర్సులకు 7 క్రెడిట్స్ కేటాయించారు. చివరి రెండు సెమిస్టర్లలో విద్యార్థులు రెండు ప్రధాన సబ్జెక్టులపై దృష్టి సారించాలని, ఇంటర్న్‌షిప్‌తోపాటు అదనపు కోర్సులు నేర్చుకోవాలన్న లక్ష్యంతో కొత్త క్రెడిట్స్ విధానం రూపొందించామని బాలకిష్టారెడ్డి తెలిపారు.

భవనంపై నుంచి దూకి బీఆర్ఎస్ నేత ఆత్మహత్య

మాజీ డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్ వేధింపుల వల్లేనంటూ బంధువుల ఆందోళన

బోరబండ ప్రాంతంలో ఉద్రిక్తత



ఎండీ సర్దార్ (ఫైల్)

బోరబండ, మే 29 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బోరబండ డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ సర్దార్ (33) బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ దంపతుల వేధింపులే సర్దార్ ఆత్మహత్యకు కారణమంటూ ఆయన బంధువులు గురువారం ఆందోళనకు దిగారు. దీనితో బోరబండ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఎండీ సర్దార్ ఎస్ఆర్‌టీ నగర్‌లో నివాసం ఉంటున్నారు. బుధవారం రాత్రి తన ఇంటి నాలుగో అంతస్తు నుంచి కిందికి దూకారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించినా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు గుర్తించారు. బాబా ఫసియుద్దీన్ దంపతుల వేధింపులతోనే సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డారంటూ బంధువులు, బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. పోలీసుస్టేషన్ ఎదుట బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో బోరబండ ప్రాంతంలో, ఫసియుద్దీన్ నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సర్దార్ సోదరుడు ఇబ్రహీం ఫిర్యాదు మేరకు ఫసియుద్దీన్, ఆయన భార్య హబీబాషేక్, పీఏ సప్తగిరితోపాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తన సోదరుడు ఇటీవల ఇంటి ఆధునీకరణ పనులు చేపట్టారని.. దీనితో డబ్బులు డిమాండ్ చేస్తూ వారు వేధించారని ఇబ్రహీం ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వేధింపులు తట్టుకోలేక సర్దార్ ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. సర్దార్ మృతదేహాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి

● ఆర్అండ్‌బీ ఈఈ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేత

రామారెడ్డి, మే 29 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో గంగమ్మ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తికానందున రాకపోకలను ఈ నేపథ్యంలో గురువారం ఆర్అండ్‌బీ ఈఈ కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామారెడ్డి మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ మండల నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈఈ అధికారి అందుబాటులో లేనందున ఫోన్‌లో మాట్లాడడం జరిగిందని వర్షాకాలం వస్తునందున బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రానికి బ్రిడ్జి వారధిగా ఉన్నందున 20 గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జి పై నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం రావడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వర్షాకాలం మొదలుకాకముందే బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా చేపట్టి అందుబాటులోకి తేవాలని కోరడం జరిగినది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పట్టించుకోని వెంటనే స్పందించి బ్రిడ్జి పనులను పూర్తి చేయించాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మెల్యేను ప్రజా క్షేత్రంలో నిలదీస్తామని హెచ్చరించారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి సైతం సంందించాలని కోరారు. ఈ రహదారి గుండా బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ కాలభైరవ స్వామి ఆలయాలకు వేల మంది భక్తులు వస్తారని, ప్రజలను రైతులను దృష్టిలో పెట్టుకొని పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం భీంగల్, ధర్పల్లి, తూంపల్లి, ఓన్నాజీపేట, డిచ్‌పల్లి, తదితర మండలాల ప్రజలకు ఈ బ్రిడ్జి గుండా హైదరాబాద్‌కు వెళ్తారని చెప్పటం జరిగింది. డీఏవో సంతోషి అధికారి లేకపోవడంతో ఈఈ ఆదేశాల మేరకు ఇంకో అధికారికి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రామారెడ్డి మండల పార్టీ కార్యదర్శి బుచ్చిరెడ్డి నాయక్, మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగేల శ్రీని వాస్ గుప్తా, మాజీ ఎంపీటీసీ రాజాగౌడ్, మాజీ సర్పం చులు గంగారాం, రాజనర్సు, ప్రభాకర్ పంతులు, మాజీ ఉప సర్పంచ్ పోతునూరి ప్రసాద్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షు దురెడ్డి మల్లేష్, సంతోష్‌రెడ్డి, గౌస్, గజ్జెల శంకర్, గొర్రె శంకర్, హన్మాండ్లు, యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, రాజేందర్ నాయక్, బాలు నాయక్, సత్య రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆర్అండ్‌బీ ఈఈ కార్యాలయ అధికారికి వినతిపత్రం బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావును కలిసిన నాయకులు

రామారెడ్డి, మే 29 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును గురువారం కలిసిన రామారెడ్డి మండల నేతలు, నాయకులు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, పోసానిపేట్ గ్రామ మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి నేతృత్వంలో మర్యాద పూర్వకంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో తన నివాసంలో కలిశారు. మండల యూత్ కాంగ్రెస్ యువ నాయకులు పళ్ళ నిశాంత్, బండి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావును కలిసిన నాయకులు

చేయి చేయి కలిపారు.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు

నిజాంసాగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): చేయి చేయి కలిపారు, శాంతి భద్రతల కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు గ్రామ రక్షణకు తామున్నామంటూ యువకులు నిరూపించుకున్నారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామ శివారు గ్రామమైన మర్పల్లి గ్రామంలో యువకులందరూ చేయిచేయి కలిపి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సీసీ కెమెరాలను స్థానిక ఎస్సై శివ కుమార్ గురువారం సీసీ కెమెరాలు బిగించి సీక్రెట్ కోడ్‌ను చేసుకున్నారు. గ్రామంలో దొంగతనాలు నివారించుకునేందుకు వీలు కలుగుతుందని ఎస్సై తెలిపారు. సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాల ఏర్పాటు అనంతరం యువకులతో ఎస్ఐ శివకుమార్

పబ్లిక్ టాయిలెట్‌లలో వసతులు లేక ఇబ్బందులు

» విరిగిన నల్లాలు » పట్టించుకోని అధికారులు » ట్యాంకులో నీరు నిల్వ ఉండని వైనం



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయం



వాష్‌బేషన్‌లో నల్లాలను తొలగించిన దృశ్యం



పబ్లిక్ టాయిలెట్ గదుల ముందు నీరు నిలిచి పాకురు పట్టిన దృశ్యం

ఆర్మూర్ టౌన్, మే 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పబ్లిక్ టాయిలెట్‌లలో సరైన వసతులు లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మున్సిపల్ కార్యాలయంలోనే పరిస్థితి ఇలా ఉంటే మిగతాచోట్ల వారి పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మున్సిపల్ కార్యాలయంలోని పబ్లిక్ మూత్రశాలల పైప్‌లైన్‌లు సరిగా లేదు. దీనికి తోడు చేతులు శుభ్రం చేసుకునే వద్ద నల్లాలు విరిగిపోయి ఉన్నాయి. ట్యాంక్‌లో నింపిన నీరు కొన్ని క్షణాలకే ఖాళీ అవుతుంది. టాయిలెట్ రూంల ముందు నీరు నిలిచి పాకురు చేరి దుర్గంధంగా తయారైంది. నిత్యం మున్సిపల్ కార్యాలయానికి పంత్‌రోడ్లలో ఉన్న షాపింగ్ మాల్‌లోకి వచ్చే వేలాది ప్రజలకు మున్సిపల్ కార్యాలయంలోని పబ్లిక్ టాయి లెట్‌లను వినియోగించుకుంటారు. గడిచిన కొద్ది రోజుల నుంచి పబ్లిక్ టాయిలేట్‌లను అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల అవసరాలను తెలుసుకుని పబ్లిక్ టాయిలెట్‌లను శుభ్రం చేయించి నీటి వసతి కల్పించి ప్రజలకు సౌకర్యార్థంగా ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

డంపింగ్ యార్డు చెత్త ఇష్టానుసారంగా పారవేత!

» దుర్వాసనతో పలు కాలనీ వాసుల ఇబ్బందులు

సుభాష్‌నగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ అధికారులు, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు రానున్న వర్షాకాలంలో రోడ్లపైకి నీరు చేరకుండా పూడిక తీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడంతో పూడిక తీత పనులను ప్రారంభించారు. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నగర పాలక సంస్థ అధికారులు పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్నారు. తీసిన పూడికను ట్రాక్టర్ల ద్వారా నగరంలోని డంపింగ్ యార్డుకు చేరవేయాలి. పూడికతీతను డంపింగ్ యార్డుకు చేరవేయడానికి ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పగించారు. దీంతో కాంట్రాక్టర్ లాభం కోసం తీసిన పూడికను దగ్గరలో ఉన్న ఖాళీ స్థలంలో వేస్తున్నారు. వివిధ కాలనీలకు సమీపంలో వేయడంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్ పూడికతీతను మొత్తంగా డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా డంపింగ్ యార్డుకు వెళ్లడం లేదు. దీనిపై మున్సిపల్ ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన వసరం ఉంది.



ట్రాక్టర్ల నుంచి డంప్ చేస్తున్న పూడిక



నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయం

వేతనాలు రాక మున్సిపల్ సిబ్బంది ఇబ్బందులు

» నెలరోజులైనా చెల్లించని వేతనాలు

» కాంట్రాక్టు ఉద్యోగి నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడుతున్న కార్మికులు

సుభాష్‌నగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి వేతనాలు ఇవ్వ డంలో కాంట్రాక్టు ఉద్యోగి అలసత్వం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. గత నెలకు సంబంధించిన జీతాలు ఇంకా పదుల సంఖ్య లో సిబ్బందికి వారి ఖాతాలలో జమ కాలేదు. ఇప్పటికీ అధికారులను కలిసిన జీతాలు రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. నెలరోజులు జీతం కోసం కష్టపడ్డ కార్మికులకు రోజులు గడుస్తున్నా ఇప్పటికీ వారి ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో వారి కుటుంబ పోషణ ఇ బ్బందిగా మారింది. గతంలో ఉన్న ఏజెన్సీని మార్చి కొత్త ఏజెన్సీకి కార్మికుల జీతాలు చెల్లించాల్సి ఉంది. జీతాలు చెల్లించడం కోసం డాటా కోసం ఏజెన్సీ అక్కడ ఉన్న ఉద్యోగులన డాటా ఇవ్వమని సంప్ర దించగా కావాలనే తప్పుడు డాటా ఇచ్చినట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు. తప్పుడు డాటా ఇవ్వడంతో ఒకరి జీతాలు ఒకరి ఖాతాల్లోకి వెళ్లాయి. మరి కొందరికి జీతాలు ఇప్పటికీ రాలేదు. జీతాలు రాక కార్మికులు ఆందోళనకు సిద్ధ మవగా ఏజెన్సీ నిర్వాహకులు మున్సిపల్ ఉన్నతాధికారులు సరైన డాటా ను తీసుకొని కొందరికి జీతాలు వేశారు. ఇప్పటికీ పదుల సంఖ్యలో కార్మి కులకు జీతాలు ఇంకా చేతికి అందలేదు. వారికి కూడా త్వరలోనే వారి ఖాతాల్లో జీతాలు పడేలా చూస్తామని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతు న్నారు. దీనంతటికి కారణమైన మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సరైన డాటా ఇవ్వకపోవడం వల్లే జీతాలు రాలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న నెలలో నైనా జీతాలు సరిగ్గా వచ్చేలా చూడాలని కోరుతున్నారు.

రేపటి చలో వరంగల్‌ను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రామారెడ్డి, మే 29 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 31న ఎమ్మార్పీఎస్ జాతీయ సన్నాక సదస్సు వరంగల్ జిల్లాలో కాలోజీరావు విశ్వవిద్యాలయం హన్మకొండ ఎమ్మార్పీఎస్ జాతీయ సన్నాహక సమా వేశం సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అ వార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. ఈ నెల 27వ తేదీన రోజు ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు తీసుకొని నేరుగా వరంగల్ ఎమ్మార్పీఎస్ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సమావేశానికి రామారెడ్డి మండలం నుంచి వివిధ గ్రామాలలో మాదిగ కులసులు ఇంటికి ఇద్దరు చొప్పున వెళ్లి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి కోతోల్ల యాదగిరి, రామారెడ్డి మండల ఉపాధ్యక్షులు కాస్తారి శైలేష్, రామారెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు బానపురం లావణ్య, అనసూయ లక్ష్మణ్, చింతకుంట సాయిలు, కంకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

పోక్సో, సైబర్ సెక్యూరిటీపై ఉపాధ్యాయులకు అవగాహన

బాన్సువాడటౌన్, మే29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం షీటీం, కళా బృందం సభ్యులు పోక్సో, సైబర్ సెక్యూరిటీపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. నేటి సమాజంలో మహిళలపై జరిగే అత్యాచారాలు, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణాల గురించి వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని బృందం సభ్యులు కోరారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు, కళాబృందం సభ్యులు తదితరులున్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామసభ

నసురుల్లాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకోల్, బస్వాయిపల్లి, రాములగుట్ట తండా గ్రామాలలో గురువారం ఉపాధి హామీలో జరిగిన పనులపై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఉపాధి హామీ కూలీలచే కాలువల పూడిక తీత, చెరువుల పూడిక తీత, మొక్కలు నాటుట, నర్సరీలో మొక్కల పెంపకం, మస్టర్ వెరిఫికేషన్ ఎలా జరిగింది అనే విషయాలపై గ్రామసభ నిర్వహించినట్లు సామాజిక తనిఖీ బృంద సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పీ మౌనిక మాట్లాడుతూ జూన్ 2న మండలకేంద్రంలో ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సాయిలు, కారోబారి గంగారాం, సామాజిక తనిఖీ బీఆర్పీలు, కూలీలు పాల్గొన్నారు.

బీర్కూర్ రామాలయంలో పల్లకీ సేవ

బీర్కూర్, మే29 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని కోదండ రామాలయంలో గురువారం సీతారాముల వారి పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం కోదండ రామాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయసన్నిధిలో భజనలు చేశారు. సీతారాముల పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విఠల్, ప్రవీణ్, శ్రీకాంత్, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించాలి'

కామారెడ్డి టౌన్, మే29 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పారితోషికాన్ని వెంటనే చెల్లించాలని ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి రాజేష్ అన్నారు. గురువారం జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయంలోని సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను సమర్థవంతంగా చేపట్టిన ఉపాధ్యాయులకు ఇంతవరకు పారితోషకం అందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. పలుమార్లు ఎంపీడీవో, పైఅధికారులకు వినతిపత్రాలు ఇస్తున్నా సమాధానం రావడం లేదని అన్నారు. ఇతరజిల్లాల్లో రెమ్యూనరేషన్ డబ్బులు ఇచ్చారని, మన జిల్లాలో మాత్రం చెల్లించకపోవడానికి గల కారణమెంటో తెలుపాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

మహమ్మద్‌నగర్, మే29 (ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండలం నర్వ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ నిరుపేదకు పక్కా ఇళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతో ఎలాంటి పైరవీలు లేకుండా నిరుపేదలకే కేటాయిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ వైస్ చైర్మన్ నర్సింలు, కార్యదర్శి బలరాముడు, కారోబార్ ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షుడు డాకయ్య, చిన్ననారాయణ, ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షుడు మురళి,కిష్టయ్య పాల్గొన్నారు.

'మంత్రివర్గంలో జుక్కల్‌కు చోటు కల్పించాలి'

బిచ్కుంద, మే29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా మంత్రి పదవి దక్కని ఏకైక నియోజకవర్గం జుక్కల్, కనీసం ఈసారైనా మంత్రివర్గంలో జుక్కల్ నియోజకవర్గానికి చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు గంగాధర్ కోరారు. గురువారం మండలకేంద్రంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జుక్కల్ నియోజకవర్గం ఏర్పాటైన నాటి నుంచి నేటివరకు రెండు, మూడుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందినా మంత్రి పదవి దక్కకపోవడంపై జుక్కల్ నియోజకవర్గ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నౌషానాయక్,శెట్కార్ సాహెల్, తుకారం, గంగారాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డికి తరలిన కాంగ్రెస్ నాయకులు

భిక్కనూరు, మే29(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి భిక్కనూరు మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమకొండలో..

దోమకొండ: జిల్లాకేంద్రంలో కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి గురువారం దోమకొండ మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. వెళ్లినవారిలో పార్టీ మండలాధ్యక్షుడు అనంత్‌రెడ్డి, తాటిపల్లి శ్రీకాంత్, అబ్రబోయిన స్వామి, నల్లపు శ్రీనివాస్,నర్సింలు సాయిలు, ఆయా గ్రామల అధ్యక్షులు ఆసాని సంతోష్‌రెడ్డి, నాయిని ప్రభాకర్‌రెడ్డి, దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, తదితరులు పాల్గొన్నారు.

నెమలి సాయి ఆలయంలో పూజలు

నసురుల్లాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెమలి ఆలయంలో గురువారం భక్తులు సాయి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ నెమలిసాయి ఆలయం మినీ షిర్డీగా అవతరించిందన్నారు. అనంతర ఆలయకమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా రమేష్

బీర్కూర్, మే29 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో గురువారం లయన్స్ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీర్కూర్ మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సీతాలే రమేష్, కార్యదర్శిగా రవీందర్ జెట్టి, కోశాధికారిగా గాలయ్య, ఈ జోన్ చైర్మెన్‌గా సంతోష్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'నారాయణ పాఠశాలను మూసివేయాలి'

కామారెడ్డి టౌన్, మే 29 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతులూ లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్న నారాయణ పాఠశాలను వెంటనే మూసివేయాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్‌చేశారు. గురువారం నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ చాంబర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ నారాయణ పాఠశాలకు ఎలాంటి అనుమతి లేదని డీఈవో రాజు ప్రకటించారని, ఆ ఉత్తర్వులను సైతం పట్టించుకోకుండా నారాయణ యాజమాన్యం ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేస్తోందని అన్నారు. విద్యా ర్థుల నుంచి అడ్మిషన్, పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో బీవీఎం రాష్ట్రకార్యదర్శి విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి అరుణ్, బుల్లెట్, తదితరులు పాల్గొన్నారు.


అడ్లూర్ ఎల్లారెడ్డిలో మొక్కలు నాటుతున్న శాస్త్రవేత్తలు


ఎరువుల వాడకంపై సూచనలు అందజేస్తున్న దృశ్యం

విత్తనాలు కొనుగోలు చేసే రైతులు

రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి

సదాశివనగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో కొనుగోలుకు సంబంధించిన రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ అనీల్‌రెడ్డి అన్నారు. గురువారం సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు పురుగుల మందులు, ఎరువులు వాడే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నత్రజని మోతాదుకు మించి వాడటం వలన రైతులకు ఆర్థిక భారమే కాకుండా పురుగు ఉధృతి పెరుగుతుందన్నారు. భాస్వరం ఎరువులు దుక్కిలో మాత్రమే వేసుకోవాలని పైపాటుగా వేయకూడదన్నారు. అవసరం మేరకే పురుగుల మందులు వాడాలనివాడే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు మార్కెట్‌లోకి వస్తున్నందున జాగ్రత్తగా వ్యవహంచాలని ఏ వస్తువు కొనుగోలు చేసినా వాటికి సంబంధించిన రశీదును తప్పకుండా తీసుకోవాలన్నారు. విత్తనాలు మొలకెత్తకపోయిన, పురుగుల మందు పనిచేయకపోయిన ఆ రశీదు ద్వారా కోర్టులో కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ప్రతీ సంవత్సరం పంట మార్పిడీ ద్వారా పురుగు ఉధృతి తగ్గుతుందని దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాల్త్మ్మెద ఏరువాక కోఆర్డినేటర్ రేవంత్‌నాథన్, వ్యవసాయ సహాయ సంచాలకురాలు రత్న, మండల వ్యవసాధికారి ప్రజాపతి, ఏఈవోలు శ్రీనివాస్‌నాయక్, కవిత, కళ్యాణి, గాయత్రి, లక్ష్మీప్రణీత, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యానాయక్, సీడీసీ చైర్మన్ ఇర్షాద్,పాక్స్ చైర్మన్లు సదాశివరెడ్డి, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.


బొమ్మన్‌దేవ్‌పల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారిని భవాని

పంటలపై రైతులకు అవగాహన

నసురుల్లాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): నస్రుల్లాబాద్. మండలంలోని బొమ్మన్ దేవ్‌పల్లి గ్రామంలో గురువారం రైతులకు వానాకాలం పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారిని భవాని మాట్లాడుతూ పంట పొలాల అవశేషాలను కాల్చకూడదని అన్నారు. యూరియాను అవసరానికి మించి ఉపయోగించడం వలన పంట నష్టం జరుగుతుందన్నారు. పచ్చి రొట్ట వలన సేంద్రియ ఎరువులు వాడకం వలన భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. అదేవిధంగా గుర్తింపు లేని డీలర్ల నుండి రైతులు విత్తనాలను, ఎరువులను కొనుగోలు చేయకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, ఏఈఓ గోపాల్, గ్రామ ప్రజలు, రైతులు, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిధులు విడుదల

జుక్కల్, మే 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బంగారుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు నిధులు విడుదలైనట్లు జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు పునాది స్లాబ్ బిల్లులు మంజూరు అయ్యాయి. గృహ నిర్మాణ అధికారులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇళ్లను త్వరగా నిర్మించుకొని డబ్బులు తీసుకోవాలని ఆయన సూచించారు. అధికారుల మార్కెట్ ప్రకారం ఇల్లు నిర్మించుకుంటే బిల్లులు త్వరగా వస్తాయని అని అన్నారు సకాలంలో ఇల్లును నిర్మించుకొని అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు.


దోమకొండలో జనుములు పంపిణీ చేస్తున్న దృశ్యం

జనుము విత్తనాల పంపిణీ

దోమకొండ, మే29(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతోపాటు ముత్యంపేట గ్రామంలో గురువారం విండో కార్యాలయాల్లో జనుము, జీలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారిని మణిదీపిర అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై దోమకొండకు 30క్వింటాళ్ల జీలుగు, 30క్వింటాళ్ల జనుము విత్తనాలు, ముత్యంపేట విండోకు 30 క్వింటాళ్ల జీలుగు, 20 క్వింటాళ్ల జనుము విత్తనాలు 50శాతం సబ్సిడీపై సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు చేయడం జరుగుతుందన్నారు. బ్యాగు బరువు 30కిలోల జీలుగు, జనుము 40కిలోలు అసలు ధర రూ. 4275, సబ్సిడీ రూ. 2137.50, జనుము రూ. 5020 సబ్సిడీ రూ.2510 ఉందని తెలిపారు. కార్యక్రమంలో విండో చైర్మన్‌లు కొడిప్యాక తిరుపతిగౌడ్,నాగరాజిరెడ్డి, వైస్‌చైర్మన్ సిద్దరాంలు, నారాగౌడ్, సిద్దగౌడ్, రామాగౌడ్, సీఈవోలు రాంచంద్రం, బాల్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, లింగం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో జీలుగు విత్తనాల పంపిణీ

రాజంపేట, మే 29(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంతోపాటు ఆర్గొండ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం జనుము, జీలుగు విత్తనాలను చైర్మన్‌లు నల్లవెల్లి అశోక్, కంది శివరాములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు కావాల్సిన రైతులు పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రైతువేదికలో ఏఈవో దగ్గర టొకెన్ తీసుకుని సొసైటీలో విత్తనాలను తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రమేష్, బాలయ్య, సాయిబాబా, బస్వయ్య, ఏవో శ్రుతి, సీఈవో సాయిలు, తదితరులున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

మద్నూర్, మే29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో యువకుల కోసం ప్రత్యేకంగా క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మద్నూర్ ఎస్సై విజయ్ కొండ గురువారం ప్రారంభించారు. వ్యాపారులు తమ వ్యాపారంతో పాటు యువకుల కోసం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్కరికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని సూచించారు.


బ్యాటింగ్ చేస్తున్న ఎస్సై విజయ్ కొండ

రేషన్ పంపిణీ పారదర్శకంగా చేపట్టాలి

సదాశివనగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పంపిణీ చేయనున్న మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీని పారదర్శకంగా చేపట్టాలని సదాశివనగర్ తహసీల్దార్ గంగాసాగర్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల రేషన్‌ను అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ రేషన్ డీలర్ బియ్యం పంపిణీనీ పారదర్శకంగా పనిచేయాలని, ఎక్కడా ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అన్నారు. ఎలాంటి తప్పులు జరిగినా రేషన్ డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయడం జరుగుతుందని జాగ్రత్తగా రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, గిర్దావర్, సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

బిచ్కుంద: మూడు నెలల రేషన్‌బియ్యం సక్రమంగా పంపిణీచేయాలని మండల తహసీల్దార్ వేణుగోపాల్ అన్నారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలందరికీ ప్రభుత్వం సన్నబియ్యం సరాఫరా చేయడంతో పాటు మూడునెలల బియ్యాన్ని ఒకే దఫాలో ఇస్తున్న విషయాన్ని లబ్ధి దారులకు తెలియజేస్తూ పంపిణీలో జాప్యం చేయరాదని డీలర్లకు సూచించారు. డీలర్లు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే డీలర్ షిప్ తొలగించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మాచారెడ్డి, మే 29(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు స్వీకరించి తొలిసారి వరంగల్‌కు వస్తున్న సందర్భంగా ఈనెల 31న చేపట్టనున్న చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బట్ట రమేష్ తెలిపారు. గురువారం ఆయన మాచారెడ్డిలో మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు పొంది తొలిసారి వరంగల్‌కు వస్తున్న సందర్భంగా పెద్దఎత్తున స్వాగత ర్యాలీ, భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పొదర్ల రవి, నాలపురం సురేష్, చుక్కాపూర్ నర్సింలు, గుండెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ

బీర్కూర్, మే29 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని గాంధీచౌక్ సమీపంలో గల బల్లెపు నాగమణి ఇంట్లో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగమణి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తోంది. అయితే వేసవిసెలవులు రావడంతో ఈనెల 16న హైదరాబాద్‌లో ఉన్న తన తమ్ముడి ఇంటికి వెళ్లింది. గురువారం తిరిగి ఇంటికి చేరుకోగా తన ఇంటి వేసిన తాళం పగలగొట్టబడి ఉంది. లోపలికి వెళ్లి చేసే సరికి వస్తువులు అన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువా తలుపులు ధ్వంసం చేసి అందులో దాచిన 20వేల నగదు, అర తులం బంగారం, 12 తులాల వెండి ఆభరణాలు చోరీకి గురయినట్లు బాధితురాలు తెలిపింది. వెంటనే ఆమె పోలీసులకు సమాచారం అందించింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇంటిని పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల్లో భద్రతాభావం పెంచడమే పోలీసుల ధ్యేయం

(5వ పేజీ తరువాయి)

కేసులు, నేరాల పరిశీలన, ప్రజలకు అందించిన సేవలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రజెంటేషన్‌లో జిల్లాలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు జిల్లా పోలీసులు ప్రదర్శించిన ప్రతిభలను వివరించారు.అనంతరం ఎస్పీ కార్యాలయ ఆవరణలో డీజీపీ కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌తో కలిసి మొక్కను నాటారు. సమావేశంలో మల్టి జోన్ ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి,నిజామాబాద్ కమీషనర్ సాయిచైతన్య, ఏఎస్పీ చైతన్యరెడ్డి, అదనపు ఎస్పీ అడ్మిన్ నరసింహరెడ్డి, డీఎస్పీలు శ్రీనివాస్‌రావు, విఠల్‌రెడ్డి, యాకుబ్‌రెడ్డి, సీఐలు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన కేసీఆర్

(5వ పేజీ తరువాయి)

అవడంతో కామారెడ్డి అభివృద్ధికి ఏ అవకాశం దొరికినా వినియోగించుకుంటూ ప్రజలకు దరిచేరుస్తున్నానని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ద్వారా రైల్వేబిడ్జిలు తీసుకువచ్చి ప్రజల అవస్థలు తీర్చాలని అన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లు మంజూరు అయ్యాయని కాని కామారెడ్డికి మాత్రం ఇప్పటివరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రాలేదని అన్నారు. ఎమ్మెల్యే కలిసి వచ్చి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. నిజామాబాద్ ఎమ్మెల్యే ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూ అభివృద్ధిలో కలిసి నడుస్తున్నాడని తెలిపారు. ఇక బీజేపీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని ప్రజలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చూస్తుందే తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదని అన్నారు. స్థానిక సంస్థల్లో పార్టీకోసం పనిచేసిన వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, గ్రంథాలయసంస్థ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి,మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం: మంత్రి

బాన్సువాడటౌన్, మే29 (ఆంధ్రజ్యోతి): మహిళలను కోటీశ్వరులు చేయడయే ప్రభుత్వమే లక్ష్యమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం బాన్సువాడలోని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకుల హయాంలో 65వేల కోట్లు అప్పు ఉంటే, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా చేశాడన్నారు. కేసీఆర్ చేసిన అప్పులకు ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తోందన్నారు. ఎన్నికల హామీల ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, రైతుభరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, 500లకే వంటగ్యాస్, రాజీవ్ యువవికాసం వంటి సంక్షమ పథకాలను అందజేస్తున్నామన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో పేదలకు ఇందిరమ్మఇళ్లకు సంబంధించి పట్టాలను అందజేస్తున్నామని, ప్రతీఇంటికి రూ.5లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయశాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, మాజీ డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిస్ సాంగ్వాన్, సబ్‌కలెక్టర్ కిరణ్మయి, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

బాన్సువాడ నియోజకవర్గానికి 3500 ఇళ్లు

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి


లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం బాన్సువాడ నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన నివాసంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి జూపల్లితో కలిసి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నారు. బీర్కూర్‌లో 370 మందికి, నసురుల్లాబాద్‌లో 374 మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దశల వారిగా బిల్లులు నేరుగా లబ్ధి దారుల ఖాతాలో జమ అవుతాయని, ఎవ్వరికీ లంచాలు ఇవ్వాల్సిన పనిలేదని, ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తేవాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన


అవగాహన సదస్సులో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది

నిజాంసాగర్, మే29 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని డాక్టర్ రోహిత్ గౌడ్ తెలిపారు. గురువారం స్థానిక ఆసుపత్రిలో నిజాంసాగర, పిట్లం మండలాల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. వర్షాలు కురుస్తున్నందున వ్యాధులు సోకకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో డయాబెటిస్ హైపర్ టెన్షన్ వ్యాధుల గురించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామాలలో వ్యాధి గ్రస్తుల వివరాలను ఎప్పటికప్పుడు కంప్యూటర్‌లో నమోదు చేయాలని సూచించారు. సదస్సులో పిట్లం, నిజాంసాగర్ మండలాల వైద్య ఆరోగ్య సూపర్ వైజర్లు, సిబ్బంది ఉన్నారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి	
దర్శన్	మిషన్ ఇంపాసిబుల్
ప్రియా 70	వర్షం
ప్రియా 35	సింగిల్

బాన్సువాడ	
మహేశ్వరి	భైరవం
వెంకటేశ్వర	నిశ్శబ్ద ప్రేమ



చికెన్ ధరలు

రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

